## క్లుప్తంగా

### వచ్చేనెల 10 లోగా సమర్పించాలి

పాల్వంచ: పాల్వంచ నవభారత్‌లోని హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు కొందరికి సరైన ధ్రువపత్రాలు లేనందున సబ్సిడీ రావడం లేదని మేనేజర్ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, గ్యాస్ పేపర్లపై ఒకేరకమైన వివరాలు ఉండాలని, అలా సరిచేసుకుని వచ్చేనెల 10వ తేదీలోగా సమర్పించాలని ఆయన సూచించారు.

### ఉపాధి పనులు ప్రారంభం

సుజాతనగర్: మండలంలోని చిమ్నాతండా గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పనులు పేదలకు ఎంతో ఉపయోగకరమని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీఏ వినోద్, ఎఫ్ఏ మంగ్యా పాల్గొన్నారు.

### పొంగులేటికి మద్దతు

జూలూరుపాడు: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలోకి వెళ్లినా మా మద్దతు ఉంటుందని భారతీయ సర్వసమాజ్ మహా సంఘ్ (బీఎస్ఎస్ఎం) రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు అన్నారు. సోమవారం జూలూరుపాడు మండలం గుండెపుడి యల్లంకి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బీఎస్ఎస్ఎం ఆధ్వర్యంలో జరిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లీం మైనార్టీ ముఖ్యకార్యకర్తల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రామచందర్, అజయ్‌బాబు, ఎండీ ఫయాజ్, ఎండీ అస్లాం, భూక్యా రవి, కొడెం సీతాకుమారి, కుదురుపాక నిర్మల పాల్గొన్నారు.

### సహకారం అందిస్తాం..

కొత్తగూడెంటౌన్: క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలను అందిస్తానని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం క్రీడా సంఘాల ప్రతినిధులు పి.కాశీహుస్సేన్, ఇ.మొగిలి కొత్తగూడెం డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పి.కాశీహుస్సేన్, ఇ.మొగిలి, పి.నిహారిక, గుగులోతు కృష్ణ పాల్గొన్నారు.

### అందుబాటులో ఉంటా..

పాల్వంచ: నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ అన్నారు. సోమవారం పాల్వంచలో బుడగం రవి ఇంటి వద్ద కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. చలవాది ప్రకాశ్, రెడ్డి, సాంబయ్య, చావా విజయ్, దొప్పలపూడి సురేశ్, మంజూరు, దోమల కిశోర్, గురుమూర్తి, శంకర్‌రావు, పాషా, కమలాకర్, రమేశ్ పాల్గొన్నారు.

**రాఘవాపురంలో పర్యటన**

సుజాతనగర్: కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు రాఘవాపురం గ్రామంలో సోమవారం పర్యటించారు. దొంచెరపు శ్రీనివాస్ ఇంట్లో కార్యకర్తలతో సమావేశమయ్యారు. చింతలపూడి జగన్, నర్రా అజయ్, బొడ్డు కేశవరావు, మండె చంటి పాల్గొన్నారు.

### అవార్డు ప్రదానం

పాల్వంచరూరల్: పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన బహుజన పూజారుల శివసత్తుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బాబూరావుకు కాళోజీ నారాయణ సేవా పురస్కార్, స్వామి వివేకానంద లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో అవార్డులను కేంద్ర మాజీ మంత్రి గోపాలాచారితోపాటు పలువురు అందించారు. పటేల్, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పోరాట యోధుడు..

ఇల్లెందురూరల్: స్వేచ్ఛాయుత భారత్ కోసం పోరాడిన విప్లవ వీరుడు చంద్రశేఖర్‌ఆజాద్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలా రపు పద్మ అన్నారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చంద్రశేఖర్ ఆజాద్ 92వ వర్ధంతిని సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అధ్యాపకులు చెంచు రత్నయ్య, శేఖర్, శారద, పిచ్చయ్య, కిరణ్‌కుమార్, సురేంద్రకుమార్, రాజు, సరిత పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక

టేకులపల్లి: సంపత్‌నగర్‌లో మార్చి 3న జరగనున్న వెంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకకు రావాలని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కొండపల్లి రాజగోపాలకృష్ణ, ఇస్లావత్ బాలునాయక్, కంభంపాటి శ్రీనివాస్‌చౌదరి, అక్కినపల్లి శ్రీనివాస్, వరప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌తోనే సంక్షేమం

పాల్వంచ: కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ ఫలాలు సాధ్యమవుతాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని గొల్లగూడెం ఏరియాలో భారత్ జోడో పాదయాత్రలో రాహుల్ గాంధీ సందేశాన్ని, వరంగల్ డిక్లరేషన్ కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, మెరుగైన వైద్య సేవలు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. నూకల రంగారావు, పెంకి శ్రీనివాసరావు, చారి, రాములునాయక్ పాల్గొన్నారు.

# రోజు విడిచి రోజు తాగునీరు

- తాగునీరు అందించేందుకు పాలకవర్గం నిర్ణయం
- మార్చి నుంచి పటిష్టంగా అమలు
- నీటి విడుదలకు ప్రతీ రోజు షెడ్యూల్

ఇల్లెందు: రానున్న కాలం నిండు వేసవి. అయినా పట్టణానికి రోజు విడిచి రోజు నీరు విడుదల చేయాలని మున్సిపల్ పాలక వర్గం నిర్ణయించింది. అందుకు తగిన ప్రణాళిక రూపొందించింది. మార్చి 1 నుంచి పటిష్టంగా అమలు చేయాలని తీర్మానించింది. పట్టణంలో 50 వేల జనాభా ఉంది. 24 వార్డుల్లో 9 వేల గృహాలున్నాయి. 5 వేల నల్లా కనెక్షన్లుండగా వాటి ద్వారా తాగునీరు అందించే ప్రయత్నం చేశారు. అయితే పట్టణ ప్రజలు మాత్రం మంచినీటి సమస్యను ప్రధాన సమస్యగా ప్రస్తావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంచినీటి సరఫరా ప్రత్యేక అంశంగా మారింది. రానున్న మూడు నెలలు పట్టణానికి తాగునీటి సమస్య గుదిబండగా మారే ప్రమాదం ఉంది. మిషన్ భగీరథ నీరు సరిపడా అందే అవకాశం కనిపించటం లేదు. ఫలితంగా తాగునీటి చెరువు, 47 లెవెల్ ఫిల్టర్ బెడ్ నుంచి నీటిని వాడాలని ప్రణాళిక రూపొందించారు.

ఇల్లెందు పట్టణంలో 9 వేల వరకు గృహాలు ఉండగా 5 వేల వరకు నల్లా కనెక్షన్లున్నాయి. అయితే నల్లాలు, పైపులైన్ లేని ఏరియాలను గుర్తించారు. ఆ ప్రాంతాలకు మిషన్ భగీరథ పథకంలో పైపులైన్ల విస్తరణ, నల్లా కనెక్షన్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో సుమారు రూ.31 కోట్లతో మిషన్ భగీరథ తాగునీటి పథకం పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. ఆర్‌అండ్‌ఆర్‌కాలనీ, కోర్టు ఏరియా, ఇందిరానగర్, సుభాష్‌నగర్‌లకు తాగునీరు అందించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ట్యాంకుల మరమ్మతులు, లీకులు అరికట్టడం, వాల్వ్‌ల ఏర్పాటు, మోటార్ల మరమ్మతులు వారంలోగా పూర్తిచేసి షెడ్యూల్ ప్రకారం నీరందించాలని నిర్ణయించారు.



47 లెవెల్ ఫిల్టర్ బెడ్



ఇల్లెందు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే మంచినీటి చెరువు ఇదే..

### ఎంతైనా ఖర్చు పెడతాం..



తాగునీటి సమస్య తీర్చేందుకు నిధులు ఎన్ని అయినా ఖర్చు పెడతాం. పట్టణంలోని జగదాంబసెంటర్, ఇందిరానగర్, ఫైర్ స్టేషన్, కోర్టు ఏరియా, ఖాశీమాత టెంపుల్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లోని ట్యాంకులను శుభ్రం చేయనున్నాం. మరమ్మతులు పూర్తి చేసి షెడ్యూల్ ప్రకటించాలని ఆదేశించాం.

–వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్

### ఆపరేటర్లు పనిచేయాల్సిందే..



మున్సిపల్ నీటి పనుల్లో ఆపరేటర్లందరూ పని చేయాల్సిందే. రెండు రోజుల కిందట మున్సిపల్ ఆపరేటర్లు, మిషన్ భగీరథ కాంట్రాక్టర్లు, మున్సిపల్ ఏఈ శంకర్, ఫిట్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాం. చెరువు నీరు, 47 లెవెల్ ఫిల్టర్ బెడ్ నీరు, మిషన్ భగీరథ నీటిని అందించనున్నాం.

–అంకుషావలి, మున్సిపల్ కమిషనర్, ఇల్లెందు

### ఏర్పాట్లు చేస్తున్నాం..



వారం రోజులుగా పట్టణంలోని వార్డు యాత్రలో తాగునీటి సమస్య ప్రధానంగా ప్రస్తావనకు వస్తున్న తరుణంలో అన్ని ట్యాంకులు, లైన్లు, నల్లాలు, మోటార్లు, వాల్వ్‌లు మరమ్మతులు చేస్తున్నాం. మార్చి 1 నుంచి రోజు విడిచి రోజు నీరు అందిస్తాం. నీరు రావటం లేదనే సమస్య రాకుండా చేస్తాం..

–శంకర్, ఏఈ, ఇల్లెందు మున్సిపాలిటీ

### నేడు ద్విచక్రవాహనాలకు వేలం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం రైటర్‌బస్తీలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో గతంలో పట్టుబడిన ద్విచక్రవాహనాలకు మంగళవారం వేలంపాట జరగనున్నదని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగే వేలంపాటలో పాల్గొని, వాహనంపై నిర్ణయించిన ధరలో 50 శాతం (ఈఎండీ) చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

### 4న సర్వసభ్య సమావేశం

పాల్వంచరూరల్: పాల్వంచ మండల సర్వ సభ్య సమావేశం మార్చి 4వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తామని ఎంపీడీఓ జి.రవీంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

### ఇనామ్ భూమిని దళితులకు అప్పగించాలి

జూలూరుపాడు: దళితులను మోసం చేసి ఇనామ్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఆ భూమిని తిరిగి దళితులకు అప్పగించాలని బీఎస్పీ జిల్లా నాయకులు నారపోగు ఉదయ్, దామెర్ల పృథ్వీ డిమాండ్ చేశారు. ఇనామ్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వెంగన్నపాలెం గ్రామానికి చెందిన దళితులు మండల కేంద్రం జూలూరుపాడులో చేపట్టిన నిరాహారదీక్ష ఐదో రోజుకు చేరుకుంది. సోమవారం దీక్షా శిబిరాన్ని స్వేరోస్ నెట్‌వర్క్, బీఎస్పీ జిల్లా నాయకులు ఉదయ్, పృథ్వీ సందర్శించి సంఘీభావం తెలిపారు.

# సింగరేణి సహకారం ప్రశంసనీయం

- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ
- సింగరేణి డైరెక్టర్లతో కలిసి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

ఇల్లెందురూరల్: ప్రభావిత గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం సింగరేణి ఆధ్వర్యాన అభివృద్ధి పనులు చేపడుతుండడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మండలంలోని తిలక్‌నగర్, విజయలక్ష్మినగర్, సీఎస్పీబస్తీ, రొంపేడు, సుభాష్ నగర్ గ్రామ పంచాయతీలలో సింగరేణి నిధులు రూ.4.64 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, పాఠశాల భవనం, తాగునీటి ప్లాంట్, రైతు గోదాంను సింగరేణి డైరెక్టర్లు బలరాం, వెంకటేశ్వరరెడ్డితో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఆయా నిర్మాణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 21 పిట్ ఏరియాలోని క్వార్టర్లలో నివాసముంటున్న వారికే అప్పగించేలా విజ్ఞప్తి చేశారు. సింగరేణి డైరెక్టర్లు బలరాం, వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యాన ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పూనెం కవిత, ధనసరి ప్రవంతి, వల్లాల మంగమ్మ, అజ్మీరా శంకర్, రవిబాబు, వైస్ ఎంపీపీ ప్రమోద్‌కుమార్, ఏరియా జీఎం షాలెంరాజు, అధికారులు, నాయకులు మల్లారపు మల్లయ్య, శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, ఆదినారాయణ, మహేశ్వర్, శ్రీహరి, సాయిస్వరూప్, శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక పాల్గొన్నారు. కాగా, 21 పిట్ ఏరియా సమస్యలపై తిలక్‌నగర్ సర్పంచ్ ధనసరి ప్రవంతి, వివిధ పార్టీల నాయకులు సారయ్య, శ్రీనివాస్, ఎట్టి హరికృష్ణ, ధరసరి రాజు, నబీ తదితరులు ఎమ్మెల్యే హరిప్రియ, సింగరేణి డైరెక్టర్లు బలరాం, వెంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.



కమ్యూనిటీ హాల్ ప్రారంభిస్తున్న హరిప్రియ, సింగరేణి డైరెక్టర్లు బలరాం, వెంకటేశ్వరరెడ్డి

**క్షయ వ్యాధి నిర్మూలనకు కలిసిరావాలి**

టేకులపల్లి: క్షయ వ్యాధి నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి రావాలని జిల్లా క్షయ నివారణ అధికారి గోళ్ల శ్రీనివాస్‌రావు కోరారు. సోమవారం సులానగర్ పీహెచ్‌సీని సందర్శించిన ఆయన, ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి మందులు, అదనపు పోషకాహారంతో కూడిన న్యూట్రిషన్ కిట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ వ్యాధిపై అవగాహన పెంచుకుని లక్షణాలు కనిపిస్తే పీహెచ్‌సీకి రావాలని సూచించారు.

### బొగ్గు గనుల రక్షణకు ఉద్యమించాలి

ఇల్లెందు: బొగ్గు గనుల రక్షణ కోసం ఉద్యమించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు జేబీసీసీఐ వేతనాలు చెల్లించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం అనుబంధ ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.విశ్వనాథం, ఎండీ రాసుద్దీన్ డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందులో ఇఫ్టూ నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా జె.సీతారామయ్య, సహాయ కార్యదర్శిగా బి.రాంసింగ్, కోశాధికారిగా ఎం.నాగేశ్వరరావుతో పాటు 16 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

### కరాటే పోటీల్లో ప్రతిభ



విజేతలతో నవభారత్ ఉపాధ్యాయులు

పాల్వంచ: ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు విజయవాడ బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్ రామ్ భవన్‌లో జరిగిన నేషనల్ ఓపెన్ కుంగ్ ఫూ, కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పవన్ రెడ్డి కరాటే శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన నవభారత్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అమృత, ప్రణవి, భవిష్ను, భవిశ్, రిత్విక, కార్తికేయ బహుమతులు సాధించారు. వారిని నవభారత్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, శిక్షకులు పవన్‌రెడ్డి అభినందించారు.

# పెండింగ్ రుణాలు రద్దు చేయాలని ప్రదర్శన

సూపర్‌బజార్(కొత్తగూడెం): డ్వాక్రా పాత రుణాలు రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న వడ్డీ మాఫీ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఒక్కొక్క గ్రూపునకు వడ్డీలేని రుణం రూ.20 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. మొదట కేఎస్ఎం బంకు వద్ద నుంచి ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్‌కు చేరుకున్న అనంతరం ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణతో పాటు యదలపల్లి సావిత్రి, కెచ్చెల కల్పన, నూపా సరోజిని, గంగ, పద్మ, భూలక్ష్మి, లక్ష్మి, నూపా భాస్కర్, బుర్ర వెంకన్న, నిమ్మల రాంబాబు, సతీశ్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న పీఓడబ్ల్యూ బాధ్యులు

# లక్ష ఇళ్లు కట్టించా.. 20 కాలనీలు నిర్మించా

ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఎన్ని ఆటంకాలు ఎదురైనా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని.. ఇప్పటి వరకు లక్ష ఇండ్లు కట్టించానని.. 20 కాలనీలు నిర్మించానని.. విమర్శలు ఎన్ని ఎదురైనా అదిరేది లేదు.. బెదిరేది లేదని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చానన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉన్నానని, 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక హోదాల్లో ప్రజాసేవ చేశానని తెలిపారు. ప్రస్తుతం రూ.3 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, కొత్తగూడెం–పాల్వంచ పట్టణాలను జంట నగరాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఐదుగురు ముఖ్యమంత్రుల వద్ద ఎమ్మెల్యేగా పనిచేసిన తనకు ఎప్పుడు ఏం చేయాలో తెలుసని పేర్కొన్నారు. అతికొద్ది రోజుల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో పోడు పట్టాల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాపు సీతాలక్ష్మి, భూక్యా సోన, విజయలక్ష్మి, భూక్యా రాంబాబు, మండే వీరహనుమంతరావు, అన్వర్‌పాషా, కూచిపూడి జగన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

# బీజేపీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్



మాట్లాడుతున్న కోనేరు సత్యనారాయణ

చుంచుపల్లి: భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా సోమవారం చుంచుపల్లి మండలం బాబుక్యాంప్ శక్తి కేంద్రంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అనేక మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే నేడు పాలకులు విద్యార్థులను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. తెలంగాణ కల్వకుంట్ల కుటుంబ దోపిడీకి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాగానే తొలుత సంతకం చేసేది పోడు భూములకు పట్టాలు ఇచ్చే ఫైల్‌పైనేనని చెప్పారు. కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, బందెల పద్మ, ఆకుల నాగేశ్వరరావు, కోనేరు నాగేశ్వరరావు, పైడిపాటి రవీందర్, హరిహరన్, బందెల విజేందర్, సువర్ణకంటి మోహన్‌రావు, కొప్పరి క్రాంతి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరారంను మండలంగా ప్రకటించాలి

ఇల్లెందురూరల్: కొమరారం గ్రామానిన మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 27వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రజాపంథా డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చా, శ్రీరాం కోటయ్య మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలు బలమైన ఆకాంక్షతో 27 రోజులుగా ఆందోళన బాట పట్టారని, ఇదేస్ఫూర్తితో బలమైన ఉద్యమాలు నిర్మించి కొమరారంను మండలంగా సాధించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అనసూరి వెంకటేశ్వర్లు, పోతుగంటి సుదర్శన్, రాగి రంగాచారి, అనుగోజు సురేశ్, రాగి శ్రీను, అనసూరి నాగేశ్వరరావు, అనసూరి నారాయణ, వెంగళం రవీంద్ర, ధర్మపురి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న గ్రామస్తులు

# 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు. సోమవారం 25వ వార్డు గాజులరాజంబస్తీలోని మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. వార్డు ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాహెరబేగం, రాజకుమారి, అనూష, సరోజ, పద్మ, కుమారి, శైలజ, ఆశసుశీల, గంగ, లక్ష్మీ, నిర్మల, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రామకృష్ణ

# వెల్లువెత్తిన నిరసనలు

ప్రీతి ఆత్మహత్యకు కారకులను శిక్షించాలని డిమాండ్

కొత్తగూడెంటౌన్: వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల పీజీ విద్యార్థిని ప్రీతి మరణానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, అందుకు నిరసనగా మంత్రి హరీశ్‌రావు రాజీనామా చేయాలని, ప్రీతి కేసును తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేశ్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు రమేశ్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఎల్‌హెచ్‌పీఎస్, ఎల్ఎస్ఓ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రీతి మరణంపై అనేక అనుమానాలున్నాయని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి సీనియర్ విద్యార్థి సైఫ్‌పై, కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, హెచ్ఓడీలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బానోత్ రమేశ్‌నాయక్, మంగీలాల్‌నాయక్, కేశవనాయక్, కూసపాటి శ్రీనివాస్, గుండా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

జూలూరుపాడు: మెడికల్ విద్యార్థిని ప్రీతి, బీటెక్ విద్యార్థిని రక్షిత ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రం జూలూరుపాడులో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బోడా అభిమిత్ర పాల్గొన్నారు. కాగా, ఎల్‌హెచ్‌పీఎస్, సేవాలాల్ సేన, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. లకావత్ నాగేశ్వరరావు, బానోత్ నవీన్‌రాథోడ్, దుర్గాప్రసాద్‌నాయక్, తేజావత్ రవికుమార్, భూక్యా రవినాయక్, వాంకుడోత్ కిషన్‌నాయక్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు. కాగా, మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతికి టీఎస్‌టీటీఎఫ్ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. లక్ష్మణ్, నరసింహారావు భాస్కర్‌రావు, గుగులోత్ సీతారాములు, హనుమాన్ శ్రీను, స్వర్ణ, స్వరూప పాల్గొన్నారు.



కొత్తగూడెంటౌన్: నినాదాలు చేస్తున్న నాయకులు

**సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి**

ఇల్లెందు: వరంగల్ వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి కారకులైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని, విద్యాసంస్థల్లో జరుగుతున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలని పీడీఎస్‌యూ నాయకుడు డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందులో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గణేశ్, ప్రభాకర్, కుమార్, సిద్ధార్థ, ప్రశాంత్, నవీన్, సాయి పాల్గొన్నారు. కాగా, ఎస్ఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, టీఎస్ఎస్ఎఫ్ నాయకులు ఇల్లెందులో నిరసన చేపట్టారు. బయ్యా అభిమన్యు, కాళంగి హరికృష్ణ, చాందావత్ రమేశ్ బాబు, నవీన్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి**

టేకులపల్లి: ప్రీతి మృతికి కారకులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బోడు ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రీతికి సంతాపసభ నిర్వహించారు. హెచ్ఎం జగన్, ఉపాధ్యాయులు సీతారామయ్య, రవి, బాలాజీ, వెంకటేశ్వర్లు, హైమావతి, మంగతాయి, సురేశ్, చందర్ పాల్గొన్నారు. టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బాణోతు లక్ష్మా ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రీతికి నివాళులర్పించారు. భాస్కర్‌రావు, పద్మ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ప్రీతి మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని పీవైఎల్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు తోటకూరి సతీశ్, భూక్య లక్ష్మణ్ డిమాండ్ చేశారు.




ఇల్లెందు: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

**ప్రీతి మరణం బాధాకరం**

సుజాతనగర్: వైద్య విద్యార్థిని ప్రీతి మరణం అత్యంత బాధాకరమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సుజాతనగర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి**

పాల్వంచరూరల్: కేఎంసీ పీజీ విద్యార్థిని ప్రీతి సీనియర్ వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని దంతలబోరు ఎస్సీ కాలనీ సర్పంచ్ రమేశ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ర్యాగింగ్ నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టు సంఘాల నివాళి**

సూపర్‌బజార్(కొత్తగూడెం): డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ సెంటర్లో అమరవీరులస్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీటీడబ్ల్యూజేఏ, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్), టీయూడబ్ల్యూజే(ఐజేయూ), ఫెడరేషన్ నాయకులు భానోత్ వీరూ, కళ్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్‌కుమార్, పాలిశెట్టి రమేశ్, వట్టికొండ రవి, షఫీ, ఈశ్వర్, రమేశ్, శంకర్, రాందాస్, అశోక్, లక్ష్మణ్, హరి, కోటి, రాము, రామకృష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.